నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం
01 అక్టోబరు
2024
పేజీలు 8

## గుంటూరు పల్నాడు



# చిన్నారులను చిదిమేస్తున్న ఘనుడు

### వికృత చేష్టలతో అబార్షన్లు

- కాసుల కోసం కక్కుర్తి పనులు
- మానవత్వానికి మచ్చ
- లింగ నిర్ధారణ చేస్తూ పాపపు పనులకు ఒడి కడుతున్నారు
- ఉన్నతాధికారులకు తెలిసినా మౌనముద్ర
- విస్మయం వ్యక్తం చేస్తున్న స్థానికులు
- కాల యముడుగా మారిన సూపర్వైజర్

నిరక్షరాస్యలను లక్ష్యంగా చేసుకుని ఒక ప్రభుత్వ వైద్యశాల సూపర్వైజర్ గర్భిణీ స్త్రీలకు యదేచ్ఛగా అబార్షన్లు చేస్తున్నట్లు తెలిసింది.. నిరక్షరాస్యులైన గర్భిణీలుల జీవితాలతో అతను చెలగాటమాడుతున్నాడు.. సమాజం.. సిగ్గుపడే అతని చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిందే.. ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారిపై దుందుడుకు చర్యలకు పాల్పడుతున్నాడని ఆరోపణలు వస్తున్నాయి.. సమాజంలో గౌరవంగా ఉన్న ఇతను చేసే చర్యలను పలువురు చీత్కరిస్తున్నారు.. చెప్పుకోవటానికి సిగ్గుగా ఉన్న ఇలాంటి జుగుప్సాకరమైన పనులు చేస్తున్న అతనిని పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు..

**దుర్గి,మేజర్ న్యూస్:** రోగులను కాపాడాల్సిన వైద్యుడు. సమాజంలో చెప్పుకోలేని జుగుప్సాకరమైన పనులకు ఒడి కడుతున్నట్లు తెలుస్తోంది.పురిటి బిడ్డలను గర్భిణీ స్త్రీలను కాపాడాల్సిన వైద్యుడు కాలయముడుగా మారి. రక్తపు ముద్దలుగా తల్లి గర్భంలో పెరుగుతున్న ఇంకా ప్రాణం పోసుకొని చిన్నారులను చిదిమేస్తున్న వైనం పల్నాడు జిల్లాలోని మండల కేంద్రమైన దుర్గిలో చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. దుర్గిలోని ప్రభుత్వ వైద్యశాల సూపర్ వైజర్ గా పనిచేస్తున్న ఒక ఉద్యోగి సొంతంగా మండల కేంద్రమైన దుర్గిలో ఓ ప్రైవేటు వైద్యశాలను ఏర్పాటు అమాయకులైన

మిగతా 3లో..

## రైల్వే అభివృద్ధికి కృషి చేస్తా

### రైల్వే సేవల విస్తరణ, ప్రాజెక్టుల అభివృద్ధికి సహకరించండి
### రైల్వే కేంద్ర సహాయ మంత్రివి సోమన్నతో ఢిల్లీలో పెమ్మసాని



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** 'గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన మౌలిక వసతులు, ప్రాజెక్టుల అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించండి. గుంటూరు, పరిసరాల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా రైల్వే సేవల విస్తరణ జరగాలి. ట్రాఫిక్ రద్దీతో అవస్థల పాలవుతున్న ప్రజల కష్టాలను తీర్చేందుకు తోడ్పాటు అందించండి.' అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. రైల్వే శాఖ కేంద్ర సహాయ మంత్రి వి. సోమన్నని ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో పెమ్మసాని గారు సోమవారం వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా పెమ్మసాని గారు పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను గురించి రైల్వే సహాయ మంత్రితో

మిగతా 3లో..

## ప్రపంచ సమస్యలకు పరిష్కారం భారతీయ తత్వచింతనే





**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో :** నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు భారతీయ తత్వ చింతనే పరిష్కారమని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు చెప్పారు. ప్రముఖ భారతీయ తత్వవేత్త ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి శత జయంతి సందర్భంగా సోమవారం నాగార్జున విశ్వవిద్యాలయం లో ప్రొఫెసర్ సచ్చిదానంద మూర్తి సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ ఆఫ్రో-ఏషియన్ ఫిలాసఫీ నిర్వహించిన ప్రత్యేక సదస్సుకు వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కొత్త సచ్చిదానందమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించారు. ఇప్పటివరకు ముద్రితం కాని ఆచార్య సచ్చిదానందమూర్తి రచనలను" ఆన్ ఎడ్యుకేషన్ & ది ఫిలాసఫీ ఆఫ్ ఎడ్యుకేషన్" పేరుతో ప్రొఫెసర్ అశోక్ వోహ్రా, కె. రమేష్ సంపాదకత్వం లో తీసుకువచ్చిన పుస్తకాన్ని, ఆయన స్మృతి చిహ్నంగా తీసుకువచ్చిన పోస్టల్ కవర్ను ఆవిష్కరించారు. వెంకయ్య నాయుడు మాట్లాడుతూ "ఆధునిక విద్యాభ్యాసంలో తత్వశాస్త్రం ఒక ప్రత్యేక విభాగంగా రూపుదిద్దుకోవడం మనిషి వికాసానికి,సమాజ వికాసానికి ఎంతో మేలు చేసే విషయం. అయితే ఒక ప్రత్యేక భాగానికే పరిమితం కాకుండా బాల్యదశ నుంచే పాఠ్య ప్రణాళికలో మన తత్వ విజ్ఞానాన్ని క్రమబద్ధమైన భాగంగా చేయడం వల్ల దీర్ఘకాలికంగా మన దేశానికి ఎంతో ప్రయోజనకరం." అని సూచించారు. వివిధ

- భారతీయ తత్వ బోధనలను పాఠశాల విద్యా ప్రణాళికలో భాగం చేయాలి
- భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు
- ప్రముఖ తత్వవేత్త ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి శత జయంతి వేడుకల్లో ప్రసంగం

మిగతా 3లో..

## మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పులిచిన్న



**తుళ్లూరు మేజర్ న్యూస్.** ఉండవల్లి నివాసంలోరాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ నిదళిత జె ఏ సి నేత టీడీపి తాడికొండ నాయ కులు పులి చిన్న సోమవారం మర్యాద పూర్వకంగా కలిసారు. పులిచిన్న మాట్లాడుతూ అమరావతి దళితరైతులు అసైన్డ్ రైతులకు గతంలో వార్షిక కవులు చెల్లించలేదని,ఇప్పటి వరకు వారి ఖాతాలో కౌలు పడక వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దయచేసి రైతులకు వార్షిక కవులు మరియు ప్లాట్స్ అలాట్మెంట్ చేసాల చూడాలని మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## టీటీడి పవిత్రత ని కాపాడండి: విహెచ్ పి తెనాలి శాఖ విజ్ఞప్తి



**తెనాలి మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడాలని, భక్తి తో ప్రసాదాలను అపవిత్రం కాకుండా చూడాలని, తిరుమల పవిత్రత తో పాటు దాని యొక్క స్వయం ప్రతిపత్తిని కాపాడాలని, ప్రపంచవ్యాప్తంగా హిందూ మనోభావాలు దెబ్బతిన్న కారణంగా మరలా ఇలాంటిది జరగకుండా చూడాలని, విశ్వహిందూ పరిషత్తు, తెనాలి శాఖ ప్రతినిధులైన జనార్దన్ రెడ్డి, వెంకటప్ప రెడ్డి, కృష్ణారెడ్డి,శేషి రెడ్డి, విహెచ్ పి మండల అధ్యక్షులు మునగాల కృష్ణమూర్తి, రామి రెడ్డి, ఆంజనేయులు తదితరులు ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించినారు. అనంతరః జిల్లా కలెక్టర్ కు విహెచ్ పి తెనాలి శాఖ కన్వీనర్ వాసుదేవ నాయుడు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.

## అగ్నిప్రమాద బాధితులకు, నిత్యావసరాలు అందించిన, రెడ్ క్రాస్



**తెనాలి రూరల్ న్యూస్ :** రూరల్ గ్రామమైన అంగలకుదురులో సోమవారం ఉదయం,మహాలక్ష్మి గుడి వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం పోగొట్టుకున్న 2కుటుంబలకు, రెడ్ క్రాస్ సంస్థ తరుపున డ్రై రేషన్, వంట సామాగ్రి, టార్ఫిన్ పట్టా, సోప్స్ కిట్, బియ్యం, ఆయిల్, లాంటి నిత్యావసర వస్తువులను, తహశీల్దార్ గోపాల కృష్ణ ద్వారా,రెడ్ క్రాస్ చైర్ పర్సన్ ముమ్మానేని భానుమతి,ఆధ్వర్యంలో బాధితులకు పంపణి జరిగింది.ఈ కార్యక్రమం నందు రోటరీ క్లబ్ ప్రతి నిధి సత్య నారాయణ, తమ సొంత డబ్బులు రు: 5000/- చొప్పున 2కుటుంబంలకు ఇచ్చారు. ఈ కార్యక్రమం నందు రోటరీ క్లబ్ ప్రతినిది నాగభూషణం, గ్రామ ప్రెసిడెంట్ రాజ్య లక్ష్మి, రెడ్ క్రాస్ కో ఆర్డినేటర్ షేక్ జానీ రసూల్ , మెంబెర్ బుజ్జి బాబు, కోశాధికారి నాళ్ళం శ్రీమన్నారాయణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు

## శాస్త్రక్తంగా కొనసాగుతున్న పవిత్రోత్సవములు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** శ్రీ మల్లేశ్వరస్వామి వారి సన్నిధిలో పవిత్రోత్సవములలో భాగముగా 2వ రోజు సోమవారము ఉదయం మంగళ వాయిద్యం, చతుర్వేద పారా యణలు, గణపతి హెూమం, లక్ష్మీహెూమం, అస్త్రహెూమం, నవగ్రహ హెూమం, గోపూజ మంత్రపుష్పం, హారతి, విభూతి, కుంకుమ ప్రసాద వితరణ చేసినారు. సాయంత్రం గం.5.00 నుండి మంగళవాయిద్యం, గణపతిపూజ, ప్రధాన కుంభ అలంకారం, ప్రథమ కాలయాగశాలపూజ, వేదికార్చనం, మండలార్చనం, శివాగ్నిహెూమం పవిత్ర ప్రతిష్ఠ పూజ, జపం, హెూమం, గంధ పవిత్ర సమర్పణ, విశేష ద్రవ్యహెూమం, పూర్ణాహుతి ఉపచారం, మంత్రపుష్పం, హారతి, విభూతి, కుంకుమ ప్రసాద వితరణలు జరిగినవని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. పవిత్రోత్సవముల చివరి రోజు కార్యక్రమములో ఉదయం గం. 6.00ల నుండి విశేష సంధి, ద్వితీయ కాలయాగశాల పూజ, అవభృదయాగం, చతుర్వేదపారాయణలు, మహాపూర్ణాహుతి, యాత్రాదానం, కళశాభిషేకం, అలంకారం, ఉదయం గం. 10.00 నుండి పరివార దేవతా పవిత్ర సమర్పణ శ్రీ గంగా భ్రమరాంభ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారికి విశేష వ్రత చరితపూజ, పవిత్ర సమర్పణ, స్వామి వారి మూల మంత్ర తత్వార్చన, మంత్ర పుష్పం, హారతి, విభూతి, కుంకుమ ప్రసాద వితరణతో పవిత్రోత్సవములు ముగియనున్నవని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.

## రైల్వే అభివృద్ధికి కృషి చేస్తా

(మొదటిపేజీ తరువాయి)

చర్చించారు. స్థానిక సమస్యలపై పెమ్మసాని తెలియజేసిన వివరాలను పూర్తిగా తెలుసుకున్న పిమ్మట వి. సోమన్న సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని తెలియజేశారు.

# మంగళగిరి నియోజకవర్గం నుంచి స్కిల్ సెన్సస్‌కు శ్రీకారం

### పైలట్ ప్రాజెక్టుగా అమలుకు యంత్రాంగం సర్వసన్నద్ధం



**మంగళగిరి మేజర్ న్యూస్:** దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న స్కిల్ సెన్సస్ ప్రాజెక్టుకు మంగళగిరి నుంచి శ్రీకారం చుట్టారు. పైలట్ ప్రాజెక్టుగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంతోపాటు తుళ్లూరు మండలంలో స్కిల్ సెన్సస్ చేపట్టనున్నారు. స్కిల్ సెన్సస్ కోసం 100 గ్రామ సచివాలయాల పరిధిలో సెన్సెక్స్ సేకరణకు సంబంధించిన లాగిన్ ఇచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలో 1,35,914 గృహాలు, తుళ్లూరు మండలంలో 25,507 గృహాలు కలిపి మొత్తం 1,61,421 కుటుంబాల నుంచి 675 మంది ఎన్యుమరేటర్లు స్కిల్ సెన్సస్ చేపట్టనున్నారు. ఇందుకు అవసరమైన మొబైల్ యాప్ సిద్ధంచేశారు. ఎన్యుమరేటర్ల శిక్షణ కూడా పూర్తయింది. ఫీల్డ్ టీమ్స్ కు సహాయం చేసేందుకు టెక్నికల్ టీమ్ లను కూడా ఏర్పాటుచేశారు. ఇప్పటికే ఎన్యుమరేటర్లు, కుటుంబాలకు సంబంధించిన మ్యాపింగ్ పూర్తయింది. గ్రామసచివాలయాలు, స్కిల్ డెవల్ మెంట్ శాఖ, సీడాప్, న్యాక్ విభాగాల సిబ్బంది స్కిల్ సెన్సస్ కార్యక్రమంలో పాలుపంచుకుంటారు. ఈ కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్ మెంట్ హెడ్ క్వార్టర్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తారు. పైలట్ ప్రాజెక్టులో ఏమైనా లోపాలు గమనిస్తే సరిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ ప్రక్రియను ప్రారంభిస్తారు. యువతలో నైపుణ్యాలను గుర్తించి, అవసరమైన నైపుణ్యాభివృద్ధి అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించడం స్కిల్ సెన్సస్ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యంగా తెలుస్తుంది.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఇంకుబేషన్ సెంటర్ ప్రారంభం




**గుంటూరు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్, ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ సైన్సెస్ డిపార్ట్మెంట్, యూఎస్ఏఐడీ, సిఫార్, వరల్డ్ అగ్రోఫారెస్ట్రీల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ట్రీ బేస్డ్ ఎంటర్ప్రైజ్ ఇంకుబేషన్ సెంటర్‌ను (టీబీఈఐసీ)" సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఇంకుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఇండియాలోని యూఎస్ఏఐడీ జనరల్ డెవలప్‌మెంట్ ఆఫీస్ డైరెక్టర్ టెగెన్‌ఫెల్‌డెట్ మార్క్ హాజరై సెంటర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ట్రీ బేస్డ్ ఎంటర్ప్రైజ్ ఇంకుబేషన్ సెంటర్‌ను ప్రారంభించిన ఘనత విజ్ఞాన్స్ యూనివర్సిటీకే దక్కుతుందన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ అవుట్‌సైడ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో కూడా మొక్కలను విరివిగా పెంచినట్లైతే ప్రజల జీవనోపాధి, పర్యావరణ వ్యవస్థ సేవలను మెరుగుపరుస్తుందన్నారు. కార్యక్రమంలో ఇండియాలోని యూఎస్ఏఐడీ జనరల్ డెవలప్‌మెంట్ ఆఫీస్ డైరెక్టర్ టెగెన్‌ఫెల్‌డెట్ మార్క్, ఇండియాలోని యూఎస్ఏఐడీ ఎన్విరాన్‌మెంట్ టీమ్ లీడ్ సౌమిత్రి దాస్, ఐసీఆర్ఏఎఫ్ – సిఫార్ సీనియర్ అడ్వైజర్ డాక్టర్ రవి ప్రభు, ఐసీఆర్ఏఎఫ్ – సిఫార్ –టీవోఎఫ్ఐ ప్రోగ్రామ్ చీఫ్ ఆఫ్ పార్టీ మనోజ్ దబాస్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, అగ్రికల్చరల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన పౌష్టికాహార మాసోత్సవాలు



**తాడికొండ, మేజర్ న్యూస్ :** పౌష్టికాహార మాసోత్సవాల ముగింపు సందర్భంగా ఐసిడిఎస్ తాడికొండ సెక్టార్ పరిధిలో సూపర్వైజర్ వై.శ్రీలత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శ్రీలత మాట్లాడుతూ పౌష్టికాహారం అంటే ఖరీదైనది కాదని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారం ఎలా తయారు చేసుకోవాలో అవగాహన కల్పించారు. మునగాకు తినడం వల్ల 200 రకాల జబ్బుల నుండి రక్షణ పొందవచ్చు అని తెలిపారు. పౌష్టికాహార లోపం లేని సమాజాన్ని నిర్మించడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. పొన్నెకల్లు సెక్టార్ పరిధిలో సూపర్వైజర్ సిహెచ్ కళావతి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ పి.పి.జి. ప్రసూన పాల్గొని ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం వలన రక్తహీనత దరిచేరదని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఎం.దీప మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం కనుక గర్భవతులు బాలింతలు పిల్లలు మిశ్రమ ఆహారం తీసుకోవాలని, పాలు, పండ్లు, ఆకుకూరలు, ఐరన్ ఉన్నటువంటి ఆహారం తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్సీ డాక్టర్ బి భార్గవ్, హెల్త్ స్టాప్, మదర్స్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డ్ వెల్ఫేర్ కార్యదర్శులుగా 20 మంది నియామకం



**గుంటూరు (కార్పొరేషన్):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బి.కాం ఉత్తీర్ణులైన 20 మందికి గుంటూరు నగరపాలక సంస్థ వార్డ్ సచివాలయాల్లో సూపర్ న్యూమరీ పోస్ట్ ల్లో వార్డ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్యదర్శులుగా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో సోమవారం అభ్యర్ధులకు నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బి.కాం అర్హత కలిగి, వార్డ్ సచివాలయ కార్యదర్శుల పోటీ పరీక్షల్లో ఉతీర్ణులై పోస్ట్ లు దక్కని వారికి ప్రత్యేకంగా సూపర్ న్యూమరీ పోస్ట్ లు సృష్టించి పోస్టింగ్ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అందులో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థకు 34 పోస్ట్ లు మంజూరు చేసిందని, 20 మంది అభ్యర్ధులు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కు హాజరయ్యారని తెలిపారు. వార్డ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్యదర్శులుగా నియామక ఉత్తర్వులు అందుకున్న వారు ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా అందించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, డి.శ్రీనివాసరావు, మేనేజర్ ప్రసాద్, ఉపా సెల్ పిఓ వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్,కి నావంతు సహకారం అందిస్తా:ఆర్డీఓ



**తెనాలి టౌన్ న్యూస్ :** రెడ్ క్రాస్ సంస్థ కి, నావంతు సహకారం ఎల్లాప్పుడు ఉంటుందని, సబ్ కలెక్టర్ సంజన సిన్హా, హామీ ఇచ్చారు.సోమవారం రెడ్ క్రాస్ ఛైర్ పర్సన్, సభ్యులు తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి,రెడ్ క్రాస్ సంస్థ చేయు సేవలు గురించి తెలియచేశారు,ఈ సందర్భంగా తమ సంస్థ,వరదప్రాంతాల్లో చేసిన సేవలు వారికి వివరించాము. ఈ సందర్భముగా ఆర్డీఓ మాట్లాడుతూ,రెడ్ క్రాస్ కు తన తరుపున కావలిసిన సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పెనుగొండ వెంకటేశ్వరరావు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ షేక్ జానీ రసూల్ , మెంబెర్ కుర్రా శ్రీను, కోశాధికారి శ్రీమన్నారాయణ మూర్తి, ఇతర సంస్థ సభ్యులు పాల్గొన్నారు

# ప్రపంచ సమస్యలకు పరిష్కారం భారతీయ తత్వచింతనే..

(మొదటిపేజీ తరువాయి)



ఉపనిషత్తుల్లో మహర్షులు చేసిన బోధనలను ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు ఉటంకించారు. వృక్షో రక్షిత రక్షితః, వసుదైక కుటుంబకం, మానవసేవే మాధవసేవ, అహింసా పరమో ధర్మః వంటి ఎన్నో తాత్విక బోధనలు ప్రపంచ సమస్యలకు కచ్చితంగా పరిష్కారం చూపిస్తాయి అని స్పష్టం చేశారు. విద్యార్థి దశలోనే సరైన, సానుకూల బీజాలు నాటగలిగినప్పుడే మంచి పౌరులు, తద్వారా మంచి సమాజం ఏర్పడుతుందని చెప్పారు. భారతీయ తత్వ దర్శనమే ఇందుకు సరైన పరిష్కారం అన్నారు. " ప్రపంచం నలుమూలల విస్తరిస్తున్న పెడపోకడలకు భిన్నమైన సమాజంగా మనం ఎదగాలన్నా, ప్రపంచం మనల్ని అనుసరించాలన్నా తిరిగి మనం మన మూలాలకు వెళ్లాలి. మన విద్యా విధానాన్ని సమూలంగా మార్చుకోవాలి. నూతన విద్యా విధానం ఈ దిశగా కృషి చేస్తోంది. " అని పేర్కొన్నారు. "జీవ చైతన్యం, జీవితపు చైతన్యం విషయంలో భారత ఉపఖండం కొన్ని వేల సంవత్సరాలుగా మిగిలిన ప్రపంచం కన్నా ముందు ఉంది. విశ్వ గురువుగా ఆవిర్భవించింది. ప్రపంచం నలుమూలల ఎంతోమందికి చైతన్యపు వెలుగులను చూపించింది. భారత ఉపఖండంలో ఈ జిజ్ఞాసతోనే ఎందరో ఋషులు, మహర్షులు అవతరించారు. వేద వేదాంగాలు, ఉపనిషత్తులు, బ్రహ్మ సూత్రాలు, త్రిపిటికలు అవతరించాయి. తత్వాన్ని బోధపరిచాయి. బోధపరుస్తూనే ఉన్నాయి.

"షేర్ అండ్ కేర్ ఈజ్ ద కోర్ ఆఫ్ ఇండియన్ ఫిలాసఫీ. మనకున్న సంపదను గాని, విజ్ఞానాన్ని గాని పదిమందితో పంచుకోవాలని భారతీయ సనాతన ధర్మం బోధిస్తోంది. పంచుకుంటే పెరుగుతుంది కానీ తగ్గదు. ఈ సనాతన ధర్మాన్ని అణువణువున నింపుకొని ఆయన ఆచరించి చూపించారు. తన విజ్ఞానాన్ని జీవితమంతా పంచుతూనే ఉన్నారు. తాను పుట్టి పెరిగిన ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సచ్చిదానంద మూర్తి పేరిట ప్రొఫెసర్ సచ్చిదానంద మూర్తి సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ ఆఫ్రో-ఏషియన్ ఫిలాసఫీ పేరుతో తత్వ శాస్త్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. నేటి తరం విద్యార్థులు కొత్త సచ్చిదానందమూర్తి ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ కులమతాలతోపాటు యుద్ధాలు లేని సమాజాలు, దేశాలు, ఉన్నప్పుడు మానవాళి సుఖశాంతులతో ఉంటుందని అన్నారు. ప్రొఫెసర్ సచ్చిదానందమూర్తి గుంటూరులో ఆంధ్ర యూనివర్సిటీ అనుబంధంగా పీజీ కేంద్రం ఏర్పాటుకు ముఖ్య భూమిక పోషించారని పేర్కొన్నారు. యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య కే. గంగాధర రావు సచ్చిదానందమూర్తి సెంటర్ ను బలోపేతం చేస్తామని ఇక్కడ పరిశోధనలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. సదస్సు కన్వీనర్ ఎం. త్రిమూర్తి రావు సదస్సు ఉద్దేశాలను, కొత్త సచ్చిదానందమూర్తి పరిశోధన కేంద్రంలో జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు.. యుపిఎస్ సి మాజీ సభ్యులు ప్రొఫెసర్ కేవీస్ చలం మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబ నేపథ్యంలో నుంచి ప్రఖ్యాత తత్వవేత్త గా ఎదిగిన ప్రొఫెసర్ సచ్చిదానందమూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. పేదరికం, హింస లేకుండా ఎలా జీవించాలో ఫిలాసఫీ చెప్తుందన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్. స్వరూపారాణి మాట్లాడుతూ రాడికల్ అద్వైతాను ప్రతిపాదించిన రేషనలిస్టు ఫిలాసఫర్ ప్రొఫెసర్ సచ్చిదానందమూర్తి అన్నారు. కీలక ఉపన్యాసం చేసిన ప్రొఫెసర్ అశోక్ వోహ్రా మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో పూర్తిస్థాయి ఫిలాసఫీ విభాగాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు బోధన, పరిశోధన అందుబాటులోకి తేవాలన్నారు. ఫిలాసఫీ అవసరాన్ని గుర్తించ బట్టే నేడు ప్రతిష్టాత్మక విద్యాసంస్థలైన ఐఐటీలు సైతం ఫిలాసఫీ విభాగాలను ఏర్పాటు చేసి అక్కడి విద్యార్థులకు బోధిస్తున్నారని వివరించారు. కొత్త సచ్చిదానందమూర్తి రచనలు వివిధ భాషల్లోకి అనువదించాలని సూచించారు. సమకాలిన అంశాలకు అనుగుణంగా సచ్చిదానందమూర్తి తత్వశాస్త్రం దోహదపడు తుందని పేర్కొన్నారు. ఈ సదస్సు లో శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు, రెక్టర్ ప్రొఫెసర్ కె. రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం మాట్లాడారు. ఈ సదస్సులో అధికారులు, విద్యావేత్తలు, మేధావులు, అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 150 పడకలతో నూతన నాట్కో కాన్సర్ ఆసుపత్రి



- భూమి పూజ చేసిన డాక్టర్ కిరణ్ కుమార్
- పేదలకు మరింత అందుబాటులోకి రానున్న నాట్కో క్యాన్సర్ సేవలు
- ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం
- వివరాలు వెల్లడించిన సంస్థ సభ్యులు సదాశివరావు, అశోక్ కుమార్

**గుంటూరు (మెడికల్):** ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం లోనే మరో 150 పడకల నాట్కో క్యాన్సర్ ఆసుపత్రిని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. పాత లాండ్రి భవనం వద్ద సోమవారం ఆయన భూమి పూజ చేశారు. అనంతరం డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ నాట్కో క్యాన్సర్ ఆసుపత్రి సమీపాన 1500 చదరపు గజాల్లో 150 పడకల తో నూతన క్యాన్సర్ ఆసుపత్రి ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. లాండ్రి భవనం పూర్తిగా శిథిలం కావడం తో దాని స్థానం లో క్యాన్సర్ ఆసుపత్రి ని నిర్మించాలని హెచ్ డి ఎస్ లో ప్రతిపాదనలు పంపించగా కలెక్టర్ నాగలక్ష్మి అనుమతి ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. వారం రోజుల్లో పాత భవనాన్ని పడగొట్టి కొత్త భవనం నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఆసుపత్రి భవనం నాలుగు ఫ్లోర్ల తో నిర్మాణం జరుగుతుందని, ఇందుకు నాట్కో ఛైర్మన్ నన్నపనేని సహృదయం తో ముందుకు వచ్చారని ఆయన చెప్పారు. నాట్కో సంస్థ సభ్యులు సదాశివ రావు, అశోక్ కుమార్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నాట్కో సమన్వయ కర్త అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం నాట్కో క్యాన్సర్ ఆసుపత్రి కి అదనంగా మరో 150 పడకల తో క్యాన్సర్ ఆసుపత్రి ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ క్యాన్సర్ ఆసుపత్రి రావడం వల్ల అనేక విభాగాల రోగులకు ఆసరాగా నిలిస్తోందని ఆయన వివరించారు. భవన నిర్మాణం పూర్తైన తరువాత ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించ నున్నట్లు ఆయన వెల్లడించారు.

# గర్భంలోని చిన్నారులను చిదిమేస్తున్న ఘనుడు..!

(మొదటిపేజీ తరువాయి)

మహిళా గర్భిణులను తన వైద్యశాలలో చేర్చుకుని గర్భంలో. అప్పుడప్పుడే ప్రాణం పోసుకుంటున్న బిడ్డలను గర్భంలో ఉండగానే చితిమేస్తున్నట్లు తెలుస్తోంది. కాసుల కోసం కక్కుర్తి పడి ఇలాంటి నీచమైన పనులకు ఒడి కడుతున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు తన వైద్యశాలలో నియమించుకున్న వైద్యులచే గర్భిణీ స్త్రీలకు అబార్షన్ చేయిస్తూ ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు చేయించడం వంటి వికృత చేష్టలకు పాల్పడుతున్నట్లు తెలియ వచ్చింది. ఇందుకుగాను దండిగా డబ్బులు దండుకుంటున్నట్లు తెలిసింది

ఇదిలా ఉండగా అసలు ఆ ప్రైవేటు ఆసుపత్రి ప్రభుత్వ ధృవీకరణ పత్రాలు ఉన్నాయో లేదో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం లింగా నిర్ధారణ పరీక్షలు చేయకూడదని, అలా చేసిన వారిపై. చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరిస్తున్నా సదరు హాస్పటల్ వ్యక్తి ఏమాత్రం పట్టించుకోకుండా అబార్షన్లను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. అలాంటి వాటిని ప్రోత్సహిస్తూ కొందరు నిరక్షరాస్యులను వారికి మాయమాటల ద్వారా ప్రభుత్వా సుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు ఆమె అత్తమామలకు మీకు పుట్టబోయేది ఆడపిల్ల అని ముస్ముందు మరిన్ని కష్టాలు పడాల్సి వస్తుందని, భవిష్యత్తులో మీరు ఈ ఆడపిల్ల వలన ఇబ్బంది పడకూడదంటే మీరు నేను చెప్పిన ఓ ప్రైవేటు వైద్యశాల ఉంది. అక్కడకు వెళితే వారు యేరికీ చెప్పకుండా అబార్షన్ చేసి తీసేయిస్తారు .అందుకు ఏంతో కొంత డబ్బులు ఇస్తే చాలు అని నమ్మబలికి వారిని తన సొంత ప్రైవేటు వైద్యశాలకు పంపి అమాయకులైన గర్భిణీ స్త్రీలకు అబార్షన్లు, చేస్తున్నారు.కొందరు పెండ్లి కాని యువతులు పెడత్రోవ పట్టి గర్భిణీ స్త్రీలుగా మారితే అలాంటి వారికి అబార్షన్లు చేస్తున్నారని వినికిడి.. అంతే కాకుండా అక్కడ కూడా సర్టిఫైడ్ డాక్టర్ లేకుండా ఏమీ తెలియని సిబ్బందితో చేయిస్తున్నాడ ని గతంలో ఇతని పై ఫిర్యాదులు వెల్లువెత్తినా ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఇతని పై ఎవరైనా ఫిర్యాదు చేసినా అతను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. బేఖాతరు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.. ఇలాంటి సంఘటనలు కొంత మంది అధికారులకు తెలిసినా ఇతని వద్దకు వెళ్ళి వస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు. అదుపు లేని ఇతని చర్యలకు స్థానికులు కొంతమంది. విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎవరు పట్టించుకోకపోవడంతో ఇతను రెచ్చిపోతున్న ట్లు తెలిసింది. ఇప్పటికైనా జిల్లా వైద్య ఉన్నతాధికారులు ఇతని పై విచారణ జరిపి తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు గతంలో ఇతని పై "నేటి దినపత్రిక సూర్య' పత్రికలో కదనం వచ్చినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ఉన్నతాధికారులు తీసుకోలేదు. ప్రజాప్రతినిధులను సైతం ఇతను లెక్కచెయ్యని వైనం ఇతని నైజం, వెనుకబడిన ప్రాంతంలో ఎస్సి, ఎస్టిలు ఎక్కువగా ఉన్నారు. వారిని టార్గెట్ చేసుకొని వారికి తగిన మాటల గారడి ద్వారా ఆడపిల్లలు పుడతారని, వారి భారం ఇబ్బందని భయపెడుతూ న్నాడు. ఇతని పై చర్యలు తీసుకొని ఇలాంటివి ముస్ముందు జరగకుండా తగు జాగ్రత్తలం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కళ్ళం కాలేజీలో "స్వచ్ఛతా హీ సేవా"




**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** చౌడవరంలోని కళ్ళం ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవ పథకం (ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యములో కళాశాలలో ఘనంగా 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. కార్యక్రమ ములో భాగముగా కళాశాల వాలంటీర్స్ సుమారుగా 30 కేజీల వేస్ట్ ప్లాస్టిక్ ను సేకరించారు. 'స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత' నినాదంతో చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకుంటాము అని ప్రతిజ్ఞ చేశారు. దాసరిపాలెం గ్రామ ప్రజలకు ర్యాలీ ద్వారా స్వచ్ఛత గురించి అవగాహనా కల్పించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం ఉమాశంకరరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఎస్ బి రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం, కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వశాఖ ఆధ్వర్యములో ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకూ ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. 'స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత' నినాదంతో ఈ కార్యక్రమాలు నిర్వహిఇస్తున్నామన్నారు. మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణతోనే స్వచ్ఛ గ్రామాలుగా రూపుదిద్దుకుంటాయన్న మహాత్మా గాంధీ నినాదంతో దీన్ని చేపడుతున్నామని పేర్కొన్నారు. మహాత్ముని జయంతి వేడుకల సందర్భంగా ప్రతి గ్రామములో స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సివిల్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ ఎం.సతీష్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ పున్నారెడ్డి, మరియు ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి.. లక్ష్మీ కుమారి



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఫిరంగిపురం ఈవో పీఆర్డి లక్ష్మీ కుమారి అన్నారు. ఫిరంగిపురం మండలం వేమవరం గ్రామంలోని చెత్త నుండి సంపద తయారి కేంద్రంలో వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని సోమవారం ఆమె పరిశీలించారు. షెడ్ లోని నాడెపు తొట్లను పరిశీలించి షెడ్లు శుభ్రంగా ఉంచినందుకు పంచాయతీ సిబ్బందిని అభినందించారు.వ్యర్థాలను సరైన రీతిలో నిర్వహించడం ద్వారా ఉపయోగకర పదార్థాలు గాను ఆదాయ వనరుగా మార్చడమే ఈ చెత్త నుండి సంపద తయారి కేంద్రంలో ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కేంద్రాల పనితీరుపై ప్రజలు అవగాహన కలిగించడం ద్వారా నూరు శాతం పరిసరాల్లో పరిశుభ్రత సాధించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ మున్నంగి శివకుమారి, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూడాలి



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** ఆలయం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూడాలని గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ సిఐ ఆకుల అశోక్ కోరారు. గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ స్టేషన్ పరిధి కన్యకా పరమేశ్వరి అమ్మవారి గుడి ప్రాంతాన్ని సోమవారం సిఐ సందర్శించారు. దసరా నవరాత్రుల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా ఆలయ వద్ద ఏర్పాట్లను సిఐ పరిశీలించారు. భక్తులకు అసౌకర్యం లేకుండా వరుస పద్ధతులను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే చిరు వ్యాపారస్తులు రోడ్లపై నెట్టుడు బండ్లను ఉంచవద్దని హితవు పలికారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతం తో ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా సీఐ కోరారు.

## పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి.. సూపర్వైజర్ సునీత



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** ఫిరంగిపురం మండలం పొను గుపాడు గ్రామంలోని అంగ న్వాడీ కేంద్రంలో సోమవారం పౌష్టికాహార మాసోత్సవాన్ని ఐ.సి.డి.స్ సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ .అన్ని పోషక విలువలు కలిగిన ఆహార పదర్థాలు అనగా చిరుధాన్యాలు, ఆకుకూరలు, పాలు, గుడ్లు, కూరగాయలు, మొలకేత్తిన గింజలు , మరియు ప్రభుత్వం అందించే న్యూట్రిషియ న్ కిట్టు, బాలామృతం మొదలగునవి తీసుకోవటం వలన ఆరోగ్యానికి చాలా మంచివి అని రక్త హీనతను నివారించేందుకు మునగాకును రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. అని సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీప్రసన్న, ఉదయలక్ష్మి, మీరాబి, విజయకుమారి, కోటమ్మ, నవరాణి పాల్గొన్నారు.

## వడ్డెర కార్మికులకు అండగా "యరపతినేని"



**మాచవరం, మేజర్ న్యూస్ :** పిల్లుట్ల వడ్డెర సంఘం కార్మికులు గురజాల నియోజకవర్గ శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాస రావుని గుంటూరు కార్యాల యంలో సోమవారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా వడ్డెర కార్మికులు వారికి పనులు లేక ఇబ్బందులు పడుతున్నామని ఏ రోజుకి ఆ రోజు కూలి చేసుకుంటేనే మాకు జరుగుబాటు ఉండే కుటుంబాలు మావి అని తమకు పని కల్పించాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దృష్టికి తీసుకోవడం జరిగింది. దీనికి యరపతినేని శ్రీనివాసరావు తక్షణమే స్పందించి కార్మికులకు పని కల్పించే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వడ్డెర కార్మికులు మాట్లాడుతూ తమ అడిగిన వెంటనే స్పందించి తమకు పని కల్పిస్తా అనే హామీ ఇచ్చిన యరపతినేని శ్రీనివాసరావు కి వడ్డెర కార్మికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్పూరపు వెంకటేష్ ,పిల్లుట్ల నాయకులు తురకా శ్రీను, తురక కోటేశ్వరరావు, తురకా రాంబాబు, తురకా అచ్చయ్య, మల్లవోలు నాయకులు రమేష్ తమ్ముడు, హనుమంతరావు ముస్లిమ్స్ నాయకులు షేక్ బాబు తదితరులు హాజరయ్యారు.

## 3సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చి గృహాలు నిర్మించి ఇవ్వండి : సిపిఐ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** దశాబ్దాల కాలంగా పూరి గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం మూడు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి పక్కా గృహములు నిర్మించి ఇవ్వవలసిందిగా సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ కోరారు. సోమవారం నాడు వినుకొండ మండలం ఉప్పరపాలెం గ్రామ నివాసులతో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆదేశాలతో ఆనాటి స్థానిక శాసన సభ్యులు గంగినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అచ్చటి నిరుపేదలకు నిర్మించి ఇచ్చిన తాటాకుల పూరి ఇళ్లలోనే వారు ఈనాటికీ నివసించుచున్నారని, ఆనాటి నుంచి నేటి వరకు ఒక్కొక్క కుటుంబంలో పుట్టిన పిల్లలు పెరిగిన వారి సంసారాల నేపథ్యంలో కొడుకులు కూతుళ్లకు పెళ్లిళ్ల అయినప్పటికీ అదే ఇళ్లలో ఒక్కొక్క ఇంట్లో రెండు మూడు కుటుంబాలు ఒదిగి జీవించుచున్న పరిస్థితి దయనీయమని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వమైనా ఈ నిరుపేదలకు ఇళ్లస్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు. ధర్నా అనంతరం తాసిల్దార్ కి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జున, చీరాల అంజయ్య, తిరుమల దుర్గమ్మ, రూతమ్మ, రాహేలమ్మ, ఎద్దు ఈశ్వరమ్మ, కొండమ్మ, గోవిందమ్మ, ఎద్దు శీను, గోవిందు, ప్రమీలమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తి మహతి ఆకస్మిక తనిఖీలు





**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశాల మేరకు వినుకొండ మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి ఎమ్ మహతి, ప్యానల్ న్యాయవాదులతో కలిసి విఠం రాజు పల్లి గ్రామంలోని సెయింట్ అన్స్ ఉషోదయ స్పెషల్ స్కూల్, నరసరావుపేట రోడ్ లోని బిసి బాలుర హాస్టల్ స్కూల్ కాలేజ్, సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్ ను, సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసినారు.పిల్లలకు ప్రతి రోజు అందిస్తున్నా మెను ను పరిశీలించి,మెను సక్రమంగా అమలు అవుతుందా లేదా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ లో ఏమైనా ఇబ్బందులు,సమస్యలు ఉంటే తెలియచేయండి అని అడిగారు, స్టోర్ రూమ్ లో సరుకులను పరిశీలించి తగు సూచనలు చేసినారు. వంటశాల ను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకొని శుభ్రమైన ఆహారం విద్యార్థులకి అందించాలని హాస్టల్ సిబ్బందికి తెలియజేశారు. హాస్టల్ లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్, పి.వి. రమణారెడ్డి, ప్యానల్ న్యాయవాదులు పోలీసులు, కోర్టు సిబ్బంది,పాల్గొని కార్య క్రమాన్ని నిర్వహించినారు.

# ఆర్యవైశ్య యువజన సంఘ ప్రమాణ స్వీకార మహోత్సవం..



**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ**

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య యువజన సంఘ సభ్యులు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య యువజన సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్యవైశ్య యువజన సంఘాన్ని నూతన సభ్యులు మరింత అభివృద్ధి పరచాలని, సంఘాన్ని అభివృద్ధి పథంలో పయనించే విధంగా మంచి నిర్ణయాలను ఆలోచించి తీసుకోవాలన్నారు. సంఘంతో పాటు సమాజానికి కూడా మరిన్ని సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు డాక్టర్ చదలవాడ ఆదిత్య, నాగసారపు సుబ్బారాయగుప్తా, రంగిశెట్టి రామకృష్ణ, అత్తలూరి సుబ్బారావు, రూపేష్ గుప్తా, గట్టుపల్లి సత్యనారాయణ, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య యువత, పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీ సజావుగా జరగాలి : జిల్లా కలెక్టర్



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** అక్టోబరు ఒకటవ తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, అధికారులతో పింఛన్ల పంపిణీపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి తేదీన పింఛన్లను సజావుగా పంపిణీ చేసేందుకు సచివాలయంలో తప్పనిసరిగా ఉండాలన్నారు. వారి పరిధిలోని లబ్ధిదారుల జాబితా ప్రకారం రూట్ మ్యాప్ ను రూపొందించుకొని ప్రణాళికబద్ధంగా పంపిణీ చేపట్టాలన్నారు. ఎలాంటి గందరగోళానికి గురికాకుండా ఉండేందుకు పంపిణీకి ముందు రోజే బ్యాంకుల నుంచి నగదును విత్ డ్రా చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. బయట ప్రాంతాలలో ఉంటున్న లబ్ధిదారులకు ముందుగానే ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి పంపిణీ రోజున ఆ గ్రామంలో అందుబాటులో ఉండే విధంగా సమాచారం ఇవ్వాలన్నారు. ఉదయం నాలుగు గంటల నుంచే పింఛన్ల పంపిణీ చేపట్టి 10 గంటల్లోపు పూర్తి చేయాలని, సిబ్బందిని అప్రమత్తం చేసేందుకు మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోల పరిధిలో కంట్రోల్ రూమ్ లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన జగన్ : తోట రాజారమేష్





**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** శ్రీవారి లడ్డు ప్రసాదం విషయంలో జరిగిన అపచారానికి నిరసనగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష ప్రేరణ లో భాగంగా చిలకలూరిపేట నియోజకవర్గంలోని ,బొప్పిడి కొండపై వేంచేసి ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేన పార్టీ చిలకలూరిపేటఇంచార్జ్ తోట రాజా రమేష్ సోమవారం రాజా రమేష్ ఆధ్వర్యంలో ఉదయం బొప్పిడి కొండపై ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంకు మెట్ల పూజ చేసుకొని దేవాలయాలను శుద్ధిచేసి, 101 ప్రమిదలతోటి దీపారాధన చేసి, స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ శ్రీవారి పాదాలతో పునీతమైన పవిత్ర లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేసిన ఘనత గత వైసిపి సర్కార్ దే అని అన్నారు. జగన్ సర్కార్ చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకే జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగాను, ప్రపంచవ్యాప్తంగాను కోట్లాదిమంది భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని లడ్డు ప్రసాదాన్ని స్వీకరిస్తారని.. అలా స్వీకరించడం దైవానుగ్రహంగా భావించి ఏడేడు జన్మల పాపాలు పోతాయని హిందువులు భావిస్తారన్నారు. అటువంటి లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేయడం ద్వారా హిందువుల అందరి మనోభావాలను గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దారుణంగా గాయపరిచిందని విమర్శించారు. జంతు అవశేషాలతో, భయంక రమైన రసాయనాలతో కూడిన లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేయడం అంటే దేవతలను అపవిత్రం చేయడమేనని.. హిందూ మతాన్ని దారుణంగా కించపరచడమేనని అన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని విచారణకు ఆదేశించిందని తెలిపారు. తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడేందుకు.. అక్కడ పరిస్థితులను పూర్తిగా ప్రక్షాళన చేయడానికి వెంటనే రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల సారధ్యంలో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకొని దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి సోంబాబు, గుంటుకోటి, చిన్నంశెట్టి పద్మ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాషా , పట్టణ అధ్యక్షులు మునీర్ హసన్, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు అచ్చుకోల బ్రహ్మ స్వాములు, కూరపాటి శివశంకర్, బొప్పిడి గ్రామ నాయకులు అంకారావు, గోపి, సాంబ, సూర్య మరియు జనసేన పార్టీ వీర మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేషనల్ లెవెల్ మానేజ్మెంట్ ఫెస్ట్‌లో ఎన్ఈసి విద్యార్థులకు సెకండ్ ప్లేస్..




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజ్ ఎంబీఏ విద్యార్థులు కిట్ ఇంజనీరింగ్ కాలేజ్ సంకల్పంతో నిర్వహించిన నేషనల్ లెవల్ మానేజ్మెంట్ ఫెస్ట్ లో అత్యుత్తమ ప్రతిభ కనపరచారు. జాతీయ స్థాయిలో సెకండ్ ప్లేస్ కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. జాతీయ స్థాయిలో రెండవ స్థానం సాధించిన ఎంబీఏ రెండవ సంవత్సరం చదువుతున్న షేక్ జాస్మిన్, వి. కవిత, పి. అఖిల్ బాబు, ఎస్. రాకేష్ లకు కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. కళాశాలలో చదువుతో పాటు వ్యక్తిత్వం, వికాసం నూతన సాంకేతిక బిజినెస్ మార్కెట్‌కి సంబంధించిన విధానాలను విద్యార్థులకు ఎప్పటికప్పుడు నేర్పించటం జరుగుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రెండవ స్థానం తీసుకువచ్చిన విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు కూడా అన్ని రంగాలలో నైపుణ్యం సాధించాలని కోరారు. ఎంబీఏ విభాగాధిపతి డా.పి. పట్టాభిరామ్ మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో సాధించిన విద్యార్థులను కళాశాల వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా. డి. సునీల్, ఎంబీఏ విభాగం అధ్యాపక బృందం, విద్యార్థులు, అభినందించారు.

# ఘనంగా ఎస్పీ బాల సుబ్రమణ్యం నాలుగో వర్ధంతి వేడుకలు..





**- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ**

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని భువన్ చంద్ర టౌన్ హాల్లో ఆర్కెస్ట్రా కళాకారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్పీ బాలసుబ్రమణ్యం నాలుగో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ బాలసుబ్రమణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఉన్నంతకాలం బాలసుబ్రమణ్యం గానం పదిలంగా ఉంటుందన్నారు. బాలసుబ్రహ్మణ్యం మన మధ్య లేకపోవచ్చు కానీ ఆయన పాడిన పాటలు ప్రజల చెవులలో మారుమోగుతూ ఆయన జ్ఞాపకాలు మదిలోనే జీవిస్తుంటాయన్నారు. గాన కోకిల సుబ్రహ్మణ్యం జనాల మధ్య లేకపోవడం బాధాకం`మన్నారు. సంగీతం అంటే బాలసుబ్రమణ్యం బాలసుబ్రమణ్యం అంటే సంగీతమని తెలుగు వారు ఉన్నంతకాలం బాలసుబ్రమణ్యం గానం బతికే ఉంటుందని కొనియాడారు.

# పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్దే లక్ష్యం : మున్సిపల్ చైర్మన్ రఫాని



- పలు వార్డుల్లో అభివృద్ధి శూన్యం : కౌన్సిలర్ ధ్వజం
- సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి చూపాలి

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్దే తన లక్ష్యమని, మున్సిపల్ చైర్మన్ రఫాని అన్నారు. సోమవారం మున్సిపల్ సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ, వైసీపీ వార్డులన్న వివక్ష ఉండవని. మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఎజెండా చదవటానికి ముందుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు, ఇతర అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. పలువురు కౌన్సిలర్లు అడిగిన ప్రశ్నలకు చైర్మన్ సమాధానం ఇస్తూ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు త్వరలో మున్సిపాలిటీ వివిధ పనులకు నిధులు మంజూరు చేయిస్తారని, అన్ని వార్డుల్లోనూ వివక్షకు తావులేకుండా అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో కొన్ని తప్పులు జరిగిన మాట వాస్తవమేనని, అటువంటి తప్పులు పునారావృతం కాకుండా రానున్న రోజుల్లో చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. విలీన గ్రామాల్లో సైతం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు, అన్ని వార్డుల్లో పారిశుధ్యం మెరుగుకు మున్సిపల్ కమిషనర్, శానిటరీ సిబ్బందితో పర్యటించి ఆయా వార్డుల్లో పారిశుధ్యం మెరుగుకు కృషి చేస్తామన్నారు. చైర్మన్ మాట్లాడుతున్న క్రమంలోనే పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లో అభివృద్ధి శూన్యమని, ఒక్క పని కూడా చేయలేదని అడ్డుతలిగారు. ఇందుకు చైర్మన్ కల్పించుకొని ప్రతి వార్డు పరిధిలోనూ సూమారు రూ. 40లక్షల అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు.

**సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి చూపాలి**

పదోవార్డుకౌన్సిలర్ బేరింగ్ మౌలాలి పలు సమస్యలను ప్రస్తావించారు. మున్సిపాలిటీ పరిధిలో పలు సమస్యలు అపరష్కృతంగా ఉన్నాయని, గతంలోనూ వీటిని ప్రస్తావించినా ఆ సమస్యలు పరిష్కరించలేదని ఆరోపించారు. కళామందిర్ సెంటర్‌లో ఉన్న మున్సిపల్ షాపుల అద్దెలు వసూలు చేయటం లేదని ఇందు వల్ల మున్సిపల్ ఆదాయం కోల్పోతున్నామని పేర్కొన్నారు. 11 వార్డు కౌన్సిలర్ తన వార్డులో అభివృద్ధి కరువైందని, కనీసం వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయలేని దుస్థితిలో ఉన్నామని ఆరోపించారు. 12వ వార్డు కౌన్సిలర్ మాధవిరెడ్డి తమ వార్డు పరిధిలో కోతుల బెడద ఎక్కువగా ఉందని ఫిర్యాదు చేశారు. 32వార్డు కౌన్సిలర్ 52 ఎకరాలకు వెళ్లే దారిలో రోడ్డు అధ్యాన్నంగా ఉందని, కోంఢ్రుపాడులో నూ ఇదే పరిస్తితి ఉందని తెలిపారు. 29వ వార్డు కౌన్సిలర్ తన వార్డు పరిధిలో ఖాళీ స్థలాలలో పిచ్చికంప పెరిగి ప్రజలకు ఇబ్బందిగా ఉందన్నారు. 22 వార్డులో పారిశుధ్యం మెరుగుపరచాలని, పారిశుధ్య సిబ్బందిని పెంచాలని ఆ వార్డు కౌన్సిలర్ కోరారు.

**కుక్కల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ**

పలువురు అడిగిన ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు సమాధానం ఇస్తూ అన్ని మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల సమన్వయంతో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కుక్కల సమస్యల రాష్ట్ర వ్యాప్తంగా ఉందని, ఇదే విషయంపై చర్చ జరుగుతుందన్నారు. చిలకలూరి పేట పట్టణంలో వాటి నియంత్రణకు ప్రత్యేక కార్యచరణ రూపొందించనున్నామని వెల్లడించారు.

# భక్తుల మనోభావాలను కించపరిచే వారి పతనం తప్పదు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** గత కొద్ది రోజులుగా తిరుమల లడ్డు ప్రసాద పవిత్రతను భంగపరిచే విధంగా లడ్డులో అపవిత్ర పదార్థాలు కలిసినట్లుగా వస్తున్న వార్తలపై విశ్వహిందూ పరిషత్ వినుకొండ కొత్తపేట పట్టాభిరామ స్వామి దేవాలయంలో దీక్షలు నిర్వహించారు. గోవింద నామాలు మరియు ప్రాయశ్చిత్త మంత్రాన్ని 108 సార్లు భక్తులచే పట్టణ పురోహితులు వి హెచ్ పి నియోజకవర్గ అర్చక పురోహిత ప్రముఖులు ఎడవల్లి శ్రీనివాసశర్మ పఠింప చేశారు. ధర్మాన్ని రక్షించాలని దోషులను శిక్షించాలని భగవంతుని ప్రార్థించారు. విశ్వహిందూ పరిషత్ పల్నాడు జిల్లా అధ్యక్షులు భాగవతుల రవికుమార్ మాట్లాడుతూ లోకాం సమస్తాం సుఖినోభవంతు అని ప్రార్థించే హైందవ ధర్మ దేవి దేవతలను, ఆచార వ్యవహారాలను అవహేళన చేస్తూ, హైందవ భక్తుల మనోభావాలను కించపరిచే వారి పతనం తప్పదని అన్నారు. తిరుమల లడ్డు వ్యవహారం భక్తుల మనోభావాలను కలచి వేసిందని నిజాన్ని నిగ్గు తేల్చి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. హిందువులు శాంతస్వభావులైనప్పటికీ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవాన్ని కానీ, దేవాలయాల విశిష్టతను కానీ తగ్గించే ఎటువంట కుటిల రాజకీయ వ్యూహాలకు తగిన మూల్యం, తగిన సమయంలో బుద్ధి చెప్తారని హిందూ ధర్మానికి ద్రోహం చేసే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. గతంలో జరిగిన సంఘటనల నుంచి అయినాసరే నాయకులు బుద్ధి తెచ్చుకోవాలన్నారు. ఏ ఇతర మతాలకు లేనట్లే దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనం తీసివేయాలని ఎండోమెంట్ డిపార్ట్మెంట్ రద్దు చేయాలన్నారు. ధర్మ ప్రవర్తన సేవాభావము గల ధార్మికపరమైన వ్యక్తులకు స్వామీజీలకూ దేవాలయాల బాధ్యత అప్పజెప్పాలన్నారు. తిరుమల లడ్డు తదితర విషయాలపై రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు విశ్వహిందూ పరిషత్ రేపు మెమరాండం సమర్పించబోతున్నట్లుగా ఆయన తెలియజేశారు. హిందువులు భక్తులు ముక్తకంఠంగా హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను ఖండించాలని రవికుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి శ్రీనివాసశర్మ తో పాటు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు భాగవతుల రవికుమార్, కొలిశెట్టి సుబ్బారావు, గజవల్లి నాగ పవన్ కుమార్, భవనాసి సాంబశివరావు, గోనుగుంట్ల గంటారావు, నాగాచారి, దేవాలయ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు పలువురు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంపై ఇంచార్జీ ఎంపీడీవో రవికుమార్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదిన ప్రతి గ్రామ పంచాయతీలలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించి గ్రామసభలు ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలలో పనిచేస్తున్న క్లాప్ మిత్రులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించాలని సూచించారు. అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరంలో గ్రామాలలో చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి తీర్మానాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ యలమంద, ఏపీవో ఆంజనేయరాజు, జేఈ వెంకటేశ్వరరావు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా మన వంతు కృషి చేయాలి : హెచ్ఎం వెంకటరమణ




**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచితే మనిషి జీవన ప్రమాణాలు పెరుగుతాయని పెదకూరపాడు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో ఆదివారం ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సౌజన్యముతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వచ్ఛత హిసేవ, స్వచ్ఛత సంస్కారం స్వభావ స్వచ్ఛతపై జరిగిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో విజేతలకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రశంస పత్రాలు, ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి నివసించే ప్రాంతాలను, వీధులను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. స్వచ్ఛహి సేవపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు.అనంతరం గ్రామం పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాయపూడి సాంబశివరావు, జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గైనకాలజిస్ట్, జనరల్ సర్జన్ డాక్టర్లను నియమించాలి



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు లోని కమ్యూనిటీ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్,జనరల్ సర్జన్ డాక్టర్లను వెంటనే నియమించాలని రైతు సంఘం కోరింది.ఈ మేరకు సంఘం పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి దర్శి శేషారావు, గ్రామస్తులు,రైతులతో కలిసి తహసిల్దార్ దానియేలుకు వినతిపత్రం సోమవారం ఇచ్చారు.దర్శి శేషారావు మాట్లాడుతూ పెదకూరపాడు లో నూతనంగా ఆసుపత్రి నిర్మించటం మంచి పరిణామము.దానిలో వసతులు ఏర్పాటు చేయవలసి ఉన్నది.వసతులు కల్పించి కొత్త బిల్డింగ్ లోకి ఆసుపత్రిని మార్చాలని కోరారు.కమ్యూనిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ 11 నెలల 20 రోజుల నుంచి డాక్టరు అందుబాటులో లేని పరిస్థితి ఉంది.7 నెలల నుంచి జనరల్ సర్జన్ డాక్టర్ లేరు. దీంతో పెదకూరపాడు పరిసర గ్రామ ప్రజలు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తాళ్లూరు, అత్తలూరు, మందపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి రోగులను సర్జరీ కోసం సిఫార్సు చేసేవారు. సర్జన్ డాక్టర్ లేకపోవడంతో రోగులు దూరప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుంది. కావున డాక్టర్లను వెంటనే నియమించాలని,కొత్త ఆసుపత్రి బిల్డింగు వినియోగంలోనికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.ప్రసాదు, షేక్ ఇమ్రాన్, ఎం మస్తాన్ రావు, సి.హెచ్ శివాజీ,షేక్ షబ్బీర్, ఎం.హరిబాబు, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో ఘనంగా ముగిసిన పోషణ్ మా కార్యక్రమం



**మాచర్ల, మేజర్ న్యూస్ :** మాచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో పోషణ్ మా కార్యక్రమ వేడుకలు సోమవారం ఘనంగా ముగిశాయి. రంగురంగుల రంగవల్లులతో అంగన్వాడి కేంద్రాలను అందంగా తీర్చి దిద్దారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఎం.జ్యోతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో అందించే పోషకాహారంతో పాటు అదనంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలని ఆమె తెలిపారు. కరివేపాకు, మునగాకు,రాగి జావ,జొన్న చక్రాలు,రాగి కుడుములు ,రాగి ఇడ్లీ వంటి వంటకాలను తీసుకోవడం వలన తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు పొందవచ్చని అన్నారు. అంతేకాక బాలామృతంతో తయారు చేసే వంటకాలు కూడా పిల్లలకు మంచి బలాన్నిస్తాయని, తద్వారా రక్తహీనత కూడా తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.నాగమణి, అనంతలక్ష్మి, సుజాత,ప్రభావతి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## లగడపాడులో స్వచ్చతా హీ సేవ కార్యక్రమం



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండలం లోని లగడపాడు ఎంపీపీ స్కూలు ఆవరణలో సోమవారం నాడు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ లగడపాడు బ్రాంచి మేనేజర్ గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం తో పాటు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులకు కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరూ జీవితం లో ముఖ్యమైన అలవాటుగా చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న చేనేత సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు చిల్లపల్లి సత్యం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం వలన విద్యార్థులకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించిన బ్యాంక్ మేనేజర్ గంగాధర్‌కి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మికి అభినందనలు తెలిపారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ గంగాధర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విద్యార్థులు, ఉపాధ్యాయులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## గాంధీ జయంతి రోజున మాంసాహార దుకాణాలు మూసివేయాలి : సుభాష్ చంద్రబోస్



**వినుకొండ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గాంధీ జయంతి సందర్భముగా ఈనెల 2న బుధవారము వినుకొండ పట్టణంలో మాంసాహారము నిషేధించడమైనదని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాంధీ జయంతి రోజు జంతువధశాలను మూసివేస్తున్నట్లు తెలిపారు. చికెన్, మటన్, చేపల వ్యాపారస్థులు షాపులను మూసివేలయనా కోరారు. హోటల్స్, రెస్టారెంట్స్ సైతం మాంసాహోంం విక్రయం నిలిపి వేయవలసినదిగా తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరిత్యా తగు చర్యలు తీసుకొనబడునని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ హెచ్చరించారు.

## కాశిపాడులో జనసేన పార్టీ ప్రాయశ్చిత్త దీక్ష



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండల పరిధిలోని కాశిపాడు గ్రామంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మల్లెల వెంకట చలపతిరావు ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తలపెట్టిన తిరుపతి లడ్డూలు కల్తీ జరిగిన సందర్భంగా సనాతన ధర్మాన్ని కాపాడటానికి 11 రోజులు ప్రాయశ్చిత్త దీక్ష సందర్భంగా ఈరోజు కాశిపాడు గ్రామంలోని నాలుగు దేవాలయాల్లో దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ హిందూ పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి వెంకటేశ్వరుని ప్రసాద లడ్డు కల్తీ కి పాల్పడిన దోషులను వెంటనే శిక్షించి హిందూ ధర్మాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తంశెట్టి యాదయ్య, యశ్వంత్, బుచ్చిబాబు, సాంబశివరావు, సాంబయ్య, అడపాల మహేష్, హనుమంతరావు, జనసేన కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు





**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని లయోలా ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న ఫుట్బాల్ క్రీడలు సోమవారంతో ముగిశాయి. పోటీలకు ముఖ్య అతిథిగా వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు పాల్గొని క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన. మల్లికార్జునరావు, జనసేన సమన్వయకర్త కొంజేటి. నాగ శ్రీను రాయల్, లయోలా కరస్పాండెంట్ ఫాదర్ జ్ఞానదేవ్, హెచ్ఎం. రవి ఫాదర్, వీరి చేతుల మీదుగా బాలుర విభాగంలో ఫస్ట్ ప్లేస్ విశాఖపట్నం సెకండ్ ప్లేస్ అనంతపురం థర్డ్ ప్లేస్ ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఫీల్డ్ మెమోటోలు అందజేశారు గుంటూరు బాలికల విభాగంలో ఫస్ట్ ప్లేస్ వైఎస్ఆర్ కడప సెకండ్ ప్లేస్ అనంతపురం థర్డ్ ప్లేస్ చిత్తూరు బెస్ట్ ప్లేయర్లుగా సయ్యద్ అలీ గుంటూరు భరత్ సాయి విశాఖపట్నం బెస్ట్ గోల్ కీపర్ గా విష్ణువర్ధన్ చిత్తూర్ బాలికలలో బెస్ట్ ప్లేయర్ బెస్ట్ గోల్ కీపర్ ఆర్. భువన, కడప బెస్ట్ స్కోరర్ టి. మహి, గుంటూరు బెస్ట్ ప్లేయర్ గా ఏ. వర్ష ,అనంతపురం వీరికి ముఖ్య అతిథులు చేతుల మీదుగా మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో టోర్నమెంట్ అబ్జర్వర్ ప్రభాకర్, రావు స్కూల్ గేమ్స్ సెక్రెటరీ ఎన్ .సురేష్, డాక్టర్ వీరాంజనేయులు, మరియు పీడీలు పి .ఎలమంద, వైవి చిరంజీవిలు, ఆర్. రాధాకృష్ణమూర్తి ,కె. రాజేష్, బి. కొండలు, ఎం.వి. సుబ్బారావు, కే .శ్రీనివాసరావు, వ్యాఖ్యాత అమ్మయ్య .తదితరులు పాల్గొన్నారు.

# పీవీ సురేష్‌కు ఘనసత్కారం



**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వారి ఆధ్వర్యంలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ వారిచే ఇటీవల ప్రతిష్టాత్మక డాక్టరేట్ అవార్డు పొందిన సామాజ సేవకుడు బెస్ట్ సోషల్ యాక్టివ్ వర్కర్ అవార్డు గ్రహీత అయిన పీవీ సురేష్ బాబుని సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ పర్వీన్ బేగం, హెచ్ వి భానుమతి హాస్పిటల్స్ సిబ్బంది, అలాగే ఎన్ ఎస్ పి హాస్పిటల్ పరిధిలో వార్డు హెల్త్ సెక్రటరీలందరూ ఆశా వర్కర్లు అందరూ పాల్గొనడం జరిగింది. పి.వి.సురేష్ బాబు కౌన్సిలర్‌గా ఉండటం, అలాంటి వ్యక్తిని మేము సత్కరించుకోవడం చాలా ఆనందంగా ఉంది అని డాక్టర్ పర్వీన్ అన్నారు. పి వీ సురేష్ బాబు మాట్లాడుతూ ఢిల్లీలో డాక్టరేట్ అవార్డు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని అంతకుమించి బాధ్యతను కూడా పెంచింది అని శాసనసభ్యులు జీవి ఆంజనేయులు సహకారంతో ఆసుపత్రి అభివృద్ధిలో నేను భాగస్వామి అవుతానని ప్రతినెలా 9వ తేదీ గర్భిణీ స్త్రీలకు మానవ సేవ సమితి ద్వారా భోజన సదుపాయాలు అందిస్తామని తెలియజేశారు

## అంగన్‌వాడీ పాఠశాలకు ప్లేట్లు కుర్చీల బహూకరణ



**బొల్లాపల్లి, మేజర్ న్యూస్ :** అరుంధతి షెడ్యూల్ కులాల అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ప్లేట్లు గ్లాసులు కుర్చీలు అంగన్వాడి పాఠశాలకు సంఘ అధ్యక్షులు దాసరి కోటేశ్వరావు ఆధ్వర్యంలో అందజేశారు. మండలంలోని మూగచింతల పాలెం గ్రామంలో సోమవారం అంగన్వాడి స్కూలుకు భోజనం ప్లేట్లు, గ్లాసులు, కుర్చీలు బహుకరించిన ఆయన మాట్లాడుతూ ఈ సంఘం 14 సంవత్సరముల నుంచి అనేక రకాల సేవా కార్యక్రమాలు చేస్తుంది అని, భవిష్యత్తులో ఇంకా అనేక కార్యక్రమాలు చేస్తాము అని అన్నారు. కార్యక్రమంలో రావూరి నారాయణ, బోడపాటి యలమంద, గర్నపూడి ఈశ్వరయ్య, గుంజరి పున్నయ్య, కట్టెంపూడి బర్న, శిఖా రామయ్య, శిఖా కోటేశ్వరరావు, స్వర్ణ నాగయ్య, గుద్దటి వెంకట కోటయ్య, ధూపాటి బాబు, పత్తిపాటి పవన్, శిక మరియుబాబు, గుంజరి నాసరబాబు, కడియం మరియబాబు తదితరులు పాల్గొన్నారు.

## గురువారం నుండి దేవీ శరన్నవరాత్రులు మహోత్సవాలు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండల కేంద్రంలో గ్రామాల్లో చెన్నాయపాలెం మోర్జం పాడు పిన్నెల్లి మాచవరం వేమవరం నవరాత్రులు ఒక్కోరోజు ఒక్కోరకంగా అమ్మవారు అలంకరణ లో భక్తులకు దర్శనమిస్తుంది కోరిన కొరికలను తీర్చే అమ్మలగన్న అమ్మ మూలటమ్మ దుర్గమ్మ నామంతో తన్మయం చెందుతారు అమ్మ అనుగ్రహముతో దేశం రాష్ట్ర లో మంచి వర్షాలు తో సుభిక్షంగా ఉండాలని పాడి పంటలతో తులతూగాలని భక్తులు అమ్మవారిని కోరుకుంటారు బతుకమ్మ ఏర్పాటు చేసుకోని పాటలుతో ఈ దసరా లో మహిళలు అమ్మవారిని ఆకర్షణగా కోలుస్తారు అన్ని చెన్నాయపాలెం పౌరోహితులు బ్రహ్మశ్రీ జానపాటి సీతారామశర్మ తెలిపారు

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 100 రోజుల పాలనకు 100 మార్కులు




### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని గ్రామాల భవిష్యత్తు కీర్తిని, కొండంత ఆశయ దీప్తితో ముందుకు తీసుకెళ్లిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్అని అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వపరిపాలనలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నేలపాలనే ఉద్దేశంతో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి లక్ష్యమని ఆ దిశగానే 100 రోజుల పాలన కొనసాగిందని గ్రామాలు పచ్చగా ఉంటేనే దేశం కళకళలాడుతుందంటారు జాతిపిత మహాత్మా గాంధీ. ఆ స్ఫూర్తితో గ్రామ స్వరాజ్యం కోసం పవన్ ఆధ్వర్యంలో గ్రామీణా భివృద్ధి శాఖ బలంగా అడుగులు వేస్తోందని వెల్లడించారు. పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధిపై చిత్తశుద్ధితో, ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నారన్నారు 100 రోజుల పాలనలో పంచాయతీలకు పునరుజ్జీవం ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే వారి అభ్యున్నతి సుసాధ్యమని పవన్‌కళ్యాణ్ నిరూపించారని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిన 100 రోజులలోపే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సభల నిర్వహణ ప్రపంచ రికార్డు సాధించిందన్నారు. ఆగస్టు 23వ తేదీన 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించారని గుర్తు చేశారు. 100 రోజుల పాలనలో పంచాయతీలకు పవన్ కళ్యాణ్ పునరుజ్జీవం కల్పించారని పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు.. రూ.998.62 కోట్లు విడుదల చేశారని, స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల వ్యపరిమితిని గణనీయంగా పెంచి, వాటిని ఘనంగా నిర్వహించేలా తోడ్పాటు అందించా రన్నారు. ఉపాధి కూలీలకు గత ప్రభుత్వం వేతనాలు ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వంల అధికారంలోకి వచ్చాక రూ.2,081 కోట్లు బకాయిలు చెల్లించారని గుర్తు చేశారు. పవన్. బాధితులకు తన సొంత నిధులను విరాళంగా ఇచ్చి పెద్ద మనసు చాటుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 50% పచ్చదనం ఉండేలా మొక్కలు నాటే కార్యక్రమం, చెత్త నుండి సంపద సృష్టించాలనే బృహత్తర ఆలోచన ఇలా ఎన్నో సంస్కరణలతో పాలన సాగిస్తున్న పవన్ కళ్యాణ్ 100 రోజుల్లో ప్రజల నుంచి 100 మార్కులు సాధించారని వెల్లడించారు.

# విశేష సేవకు గుర్తింపుగా నాగవాణికి డాక్టరేట్ ప్రధానం



**వినుకొండ, మేజర్ న్యూస్ :** నిరుపేద విద్యార్థులకు అండ గా ఉంటూ, ప్రతి కుటుంబానికి నేనున్నానే భరోసానిచ్చి తక్షణమే సహాయం చేసే మనసున్న మానవతా మూర్తి, సావిత్రి భాయ్ పూలే అవార్డు గ్రహీత, రాణి రుద్రమదేవి సేవా జాతీయ పురస్కార గ్రహీత, మథర్ థెరిస్సా అవార్డ్ గ్రహీత, సేవాతత్పురిణి అవార్డు గ్రహీత,నిరంతరము మథర్ థెరిస్సా ఆశయాల ను కొన సాగిస్తున్న అభిల్ కలాం థెరిస్సా సేవా సొసైటీ వ్యవస్థాపకులు చందోలు నాగ వాణి కి వైద్య విద్య,సామాజిక సేవా రంగాలలో చేసిన సేవలకు గాను గౌరవ డాక్టరేట్ ప్రధానము చేసారు. పద్మభూషణ్ గుర్రంజాషువ స్మారక కళాపరిషత్ ఆధ్వర్యంలో 129 వ గుర్రం జాషువ జయంతి వేడుకలు విజయవాడ లో ఠాగూర్ గ్రంధాలయంలో నిర్వహించారు. కార్యక్రమములో గౌరవ డాక్టరేట్ ప్రధానము, సేవా విశిష్ట పురస్కారం అందించి నాగవాణిని సత్కరించారు. వెనుకబడిన ప్రాంతమైన పల్నాడు జిల్లా వినుకొండ పట్టణము సీతయ్య నగర్ లో 2021 వ సంవత్సరం లో అభిల్ కలాం థెరిస్సా సేవా సొసైటీ ని చందోలు నాగవాణి స్థాపించారు. సొంతంగా అంబులెన్స్, ఆక్సిజెన్ ఏర్పాటు చేసి కరోనా సోకిన రోగులను హాస్పిటల్‌లో తనే డ్రైవింగ్ చేసుకుంటూ ఎందరినో చేర్చి ప్రాణాలని కాపాడారు. బట్టలు లేని పేద పిల్లలు ఉన్న ప్రాంతాల్లో సమాజములోని దాతల ద్వారా బట్టలు సేకరించి పంపిణి చేశారు. హెచ్ఐవి సోకిన పిల్లలకు న్యూట్రిషన్ ఆహారం ను అందిస్తూ ఉన్నారు. అగ్నిప్రమాదములో పూరిల్లు కాలిన పేద ప్రజలకు ఆర్థిక, ఆహార సహాయం అందించారు. మానసిక దివ్యాంగులను దరికి చేర్చుకుని వైద్య సేవలు అందించి వారిని మాములు మానసిక జీవన స్థితికి తెచ్చారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరము స్టడీ మెటీరియల్ అందిస్తున్నారు. వినుకొండ పట్టణము, పరిసర గ్రామలలో, మోపిదేవి, రేపల్లె,21 ప్రాంత లలో పేద విద్యార్థులు వున్న చోట ట్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి, ట్యూటర్స్‌ను నియమించి ,తానే జీతాలు చెల్లిస్తూ కేంద్రాలను నడుపుతున్నారు. ఇటీవల రక్త దాన శిబిరము ఏర్పాటు చేసి 49 మంది రక్తదాతలచే రక్తదానము ఇప్పించి ప్రభుత్వ వైద్య శాఖకు అందించారు. ఉన్నత చదువులు అభ్యసించే పేద విద్యార్థులకు ప్రోత్సాహక రముగా కళాశాల ఫీజులు,మెస్ బిల్లులు ,చెల్లిస్తు పుస్తకాలకు ఆర్థిక సహాయము అందిస్తున్నారు.. విజయవాడలో సంభవించిన వరద ప్రాంతాల్లో పర్యటించి స్వయంగ బాధితులకు ఆహారము, నిత్యవసర సరుకులు అందించారు. ఇలా నిరంతరము ప్రజా సేవే పరమావధిగా సమాజసేవలో జీవితం అంకితం చేసిన నాగ వాణి సేవాదృక్ధం అభినందనీయమ ని పలువురు ప్రశంసిస్తున్నారు.

## స్పందనకు 67 ఫిర్యాదులు..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం స్పందన ను పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ సంతోష్ నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి, తదితర తగాదాలకు సంబంధించి 67 ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా పెదకూరపాడు మండలంలో పొలాన్ని కౌలుకు ఇవ్వకుండా అడ్డుప డుతూ పొలం తమ పేరు మీద రాయమని చెప్పి ఇబ్బం దులకు గురి చేస్తున్నారని, అచ్చంపేట మండలంలో సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పించకుండా 1,30,000/- రూపాయ లు డబ్బులు తీసుకున్నాడని, నరసరావుపేట శ్రీరాంపు రంలో గల జామియా మసీదు పునః నిర్మాణం కొరకు గత ప్రభుత్వ హయాంలో గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనుచరులు చందాలు వసూలు చేసి మసీదు పూర్తి చేయకుండా కాలయాపన చేశరన్నారు. పిడుగురాళ్ల పట్టణానికి చెందిన షేక్ మస్తాన్ బి కి ముగ్గురు ఆడపిల్లలు ఒక అబ్బాయి సంతానం అవ్వగా ఫిర్యాది ఆస్తిని సమభాగాలుగా పంపిణీ చేసి ఒక ఎకరం పొలం ఉంచుకొని కౌలుకు ఇచ్చి జీవన సాగిస్తుండగా కుమారుడు అయిన జానీ భాష ఆ పొలాన్ని నేనే కౌలు చేసుకుంటాను అని డబ్బులు ఇవ్వకుండా ఆ పొలాన్ని అమ్ముకుంటాను అని ఫిర్యాదుకు కుటుంబ పోషణ లేకుండా చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని ఫిర్యాదుల అందినట్టు పేర్కొన్నారు.

## పారిశుద్ధ్య పనులను ఉపేక్షిస్తే సహించేది లేదు : ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో 60 అడుగుల రోడ్డు నుండి సిబిఐటి రోడ్డు వరకు పారిశుద్ధ్య పనులు సోమవారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ.. కొత్త డ్రైనేజీ కాలువల నిర్మాణానికి సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తున్నామని వీలైనంత త్వరగా డ్రైనేజీ కాలువలు నిర్మిస్తామని స్వచ్ఛ నరసరావుపేట నిర్మాణమే తన ధ్యేయమన్నారు. పారిశుద్ధ్య పనులను ఉపేక్షిస్తే సహించేది లేదని ప్రతిరోజు క్రమం తప్పకుండా పారిశుధ్య కార్మికులు, పారిశుద్ధ్య పనులు చేయాలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు.

## జిల్లా స్థాయి డిబేట్లో రాజేశ్వరికి ద్వితీయ స్థానం : డీ.ఈ.వో వెంకటేశ్వరరావు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని పిల్లోట్ల కే.జీ.బీ.వీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని సి. హెచ్ .రాజేశ్వరికి పల్నాడు జిల్లా సాయి డెబిట్ పోటీల్లో ద్వితీస్థానాన్ని సాధించిన విద్యార్థిని కి పల్నాడు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వరరావు చేతుల మీదగా బహుమతుని అందుకుంది. జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానాన్ని డిబేట్లో గెలుపొందిన విద్యార్థిని సిహెచ్ రాజేశ్వరిని ఎంఈఓ 1 శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ 2 డి శ్రీధర్, పాఠశాల ప్రిన్సిపల్ సునీత, పాఠశాల ఉపాధ్యాయ`ునీలు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని సిహెచ్ రాజేశ్వరి కి అభినందనలు తెలిపారు.

## శానిటేషన్ పై ఫిర్యాదులు వస్తే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి : కమిషనర్



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కమిషనర్ ఎం జస్వంత రావు వార్డు శానిటేషన్ సెక్రెటరీలకు, శానిటేషన్ మేస్త్రీలకు స్థానిక మున్సిపల్ ట్రావెలర్స్ బంగ్లాలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క సెక్రటరీ తమ వార్డు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకునే విధంగా బాధ్యత తీసుకోవాలన్నారు. శానిటేషన్ పై ఫిర్యాదులు వస్తే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వార్డు పరిధిలో ఉండే అన్ని వ్యాపార సంస్థల నిర్వాహకులకు తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా పురపాలక సంఘ సిబ్బందికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సెక్రటరీల పనితీరు ఆ వార్డు పరిసరాల పరిశుభ్రత పైనే ఆధారపడి ఉంటుందని తెలియజేశారు. పట్టణ వ్యాపారస్తు లందరూ తమ షాపులలో వచ్చేటటువంటి చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు వేరు చేసి పురపాలక సంఘం సిబ్బందికి ఏర్పాటు చేసిన ట్రాక్టర్స్ కు అందించాలని సూచించారు. రోడ్లమీద చిరు వ్యాపారుల నుండి సేకరించే చెత్తను 20 లీటర్ల బిన్లను ఏర్పాటు చేసుకుని పురపాలక సంఘం ట్రాక్టర్లకు ఇవ్వాలన్నారు. ఒకవేళ నిబంధనలు అతిక్రమిస్తే జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. వ్యాపారస్తులు కూడా పర్యావరణ పరిరక్షణలో భాగంగా పూర్తిగా ప్లాస్టిక్ నిషేధించడం జరిగిందని 120 మైక్రాన్లు గల ప్లాస్టిక్ ని మాత్రమే వినియోగించుకోవాలని లేదంటే సదరు వ్యాపారస్తులపై జరిమానా విధించడం జరుగుతుందన తెలియజేశారు. సదరు కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ లు రామకోటయ్య పి రమాదేవి పాల్గొన్నారు.

## అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభిప్రాయాలు తెలియజేయండి : కలెక్టర్



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై రాజకీయ పార్టీల ప్రతినిధులు అభిప్రాయాలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు కోరారు. స్థానిక కలెక్టరేట్ లోని ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అంశంపై జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. నరసరావు పేట నియోజకవర్గంలో 4 అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, 6 పోలింగ్ కేంద్రాల చిరునామాల మార్పు.. చిలకలూరి పేట నియోజకవర్గంలో ఒక అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు, 4 పోలింగ్ కేంద్రాల భవనాల మార్పు, ఒక పోలింగ్ కేంద్రం అడ్రస్ మార్పులకు సంబంధించి ప్రతిపాదనలను రాజకీయ పార్టీల ముందుంచి అభిప్రాయ సేకరణ కోరారు. నిబంధనల మేరకు జిల్లాలో 1500 కు పైబడి ఓట్లున్న పోలింగ్ కేంద్రానికి అదనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు. అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ చెప్పారు.

## రచయిత రేవతికి జాషువా పురస్కారం



**వినుకొండ మేజర్ న్యూస్ :** గుఱ్ఱం జాషువా జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్న వినుకొండ గ్రామానికి చెందిన కవయిత్రి రచయిత అమృత పూడి రేవతి అందుకున్నారు. ఆదివారం జరిగిన గుఱ్ఱం జాషువా 129 వ జయంతి వేడుకలు 3 రోజులు పాటు భువన చంద్ర టౌన్ హాలు వేదికగా జీవన జ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ జగదీష్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద వెంకట్రావు ఆంధ్వర్యంలో ఘనంగా నిర్వింహించారు. సామాజిక సేవా, కవిగా రచయితగా రాణిస్తున్న అమృత పూడి రేవతి కి జాషువా జాతీయ ప్రతిభా పురస్కారంతో ఘనంగా సన్మానించారు జీవన జ్యోతి స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు అనంతరం రేవతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ వారు శాసనసభ్యులు అరవింద్ బాబు చేతుల మీదగా జాషువా పురస్కారాన్ని అందుకోవటం ఆనందంగా ఉందని ఆమె అన్నారు.

## కృష్ణా- గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న ఎన్నికల ప్రక్రియకు సోమవారం చిలకలూరిపేట నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు శ్రీకారం చుట్టారు. కూటమి అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను ఎంపిక చేసిన నేపథ్యంలో, ఆయన ప్రతినిధులుగా చిలకలూరిపేట నియోజకవర్గానికి పాలడగు సురేంద్ర, పాలడుగు ప్రణీత్ లను నియమించడం జరిగింది.పార్టీ నేతలతో పార్టీ ప్రతినిధులు సమావేశమై, రానున్న ఓటరు నమోదు ప్రక్రియను ఎలా చేపట్టాలి అనే విషయంపై చర్చించారు.క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా, జనసేన పార్టీ సమన్వయకర్త కోట రాజా రమేష్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమాద్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్, కామినేని సాయి బాబు, క్లస్టర్ ఇన్చార్జిలు మద్దిబోయిన శివ, జంగా వినాయకరావు, ముల్లా కరిముల్లా, కందుల రమణ, మురకొండ మల్లిబాబు,అజహరుద్దీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## శాంతి భద్రతలను కాపాడటంలో రాజీపడవద్దు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో శాంతి భద్రతల విషయంలో ఎటువంటి రాజీపడవద్దని ఎమ్మెల్యే గళ్ళ మాధవి నగరంపాలెం సి.ఐ వీరా నాయక్ కు సూచించారు. నగరంపాలెం సి.ఐ గా బాధ్యతలు స్వీకరించిన వీరా నాయక్ సోమవారం ఎమ్మెల్యే గళ్ళ మాధవిని ఆమె కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో గంజాయి మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కు పాదం మోపాలని, శాంతి భద్రతల విషయంలో రాజీపడవద్దని సూచించారు.

# డిప్యూటీ సీఎంకు మద్దతుగా ప్రత్యేక పూజలు



**గుంటూరు, మేజర్ న్యూస్:** జనసేన అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ విషయమై చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా ప్రత్తిపాడు నియోజకవర్గం, 40 డివిజన్ పెద్ద పలకలూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ దేవాలయ సన్నిధిలో అమ్మవారికి సోమవారం విశిష్ట పూజలు నిర్వహించారు.సనాతన ధర్మ పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించి జరిగిన అపచారానికి ప్రాయశ్చిత్తం జరగాలని మనసారా కోరుకున్నారు ఈ దీపారాధన కార్యక్రమాన్ని పల్లెకు తీసుకెళ్లాలని సంకల్పించిన పవన్ కళ్యాణ్ , సంకల్పం నెరవేరి రాష్ట్ర ప్రజలకు సభను జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు నాగినేని సునీల్ కుమార్ జనసేన పార్టీ 40 డివిజన్ అధ్యక్షులు విన్నకోట మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు అడపాల శివ నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కట్టారు శేషగిరి, నగళ్లపాటివెంకటేశ్వరరావు , టిడిపి నాయకులు చవల మోహన్ , శంకర్ గురునాథ్ ,శ్రీనివాస్, అల్లం బ్రహ్మం జనసేన నాయకులు వీర మహిళలు కూటమినేతలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# వివిఐటిలో హీరో " కార్తి " సందడి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** కార్తి, అరవిందస్వామి ప్రధాన పాత్రల్లో సూర్య, జ్యోతికా దంపతులు స్వయంగా నిర్మించిన చిత్రం "సత్యం సుందరం" ఇటీవల విడుదలై మంచి విజయాన్ని అందుకున్న ఈ చిత్రం విజయోత్సవ యాత్రలో భాగంగా చిత్ర హీరో కార్తి వివిఐటి కళాశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రేమ్ కుమార్. వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రిన్సిపల్ డాఎం వై. మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో కార్తి మాట్లడుతూ సత్యం సుందరం చిత్రం కుటుంబసమేతంగా చూడదగ్గ చిత్రమనీ, స్నేహం గురించి చెప్తు మంచిని పెంచే విధంగా ఉంటుందని తెలిపారు. మంచిగా ఉంటే అద్భుతంగా ఉంటుందని ఈ చిత్రం తెలుపుతుందని అన్నారు. చిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. వివిఐటి విద్యార్ధి శరత్ తాను రూపొందించిన కార్తి పెన్సిల్ ఆర్ట్ ను బహుమతిగా అందించాడు. అనంతరం చిత్రబృంద సభ్యులు విద్యార్ధులతో కలసి నృత్యాలు, సెల్ఫీలతో సందడి చేశారు.

## వాకింగ్ ట్రాక్ ల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు: కమిషనర్



**గుంటూరు కార్పొరేషన్:** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని చెరువులు, వాకింగ్ ట్రాక్ ల అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. సమ్మర్ పేట చెరువుని సోమవారం ఆయన పరిశీలించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని చెరువు కట్టలను ప్రజలకు ఉపయోగపడేలా వాకింగ్ ట్రాక్ లుగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. సమ్మర్ పేట చెరువులో కట్ట ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో ఫెన్సింగ్ పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. చెరువు విస్తీర్ణం సమగ్రంగా సర్వే చేసి నివేదిక ఇవ్వాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. నగరంలో చెరువులు ఆక్రమణలు జరగకుండా వార్డ్ సచివాలయాల వారీగా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. సమ్మర్ పేట చెరువులో డ్రైనేజి నీరు కలుస్తుందన్న స్థానికుల ఫిర్యాదు మేరకు పరిశీలించి, చెరువులో డ్రైనేజి కలవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో స్థానిక కార్పొరేటర్ బి.స్మిత పద్మజ, అసిస్టెంట్ సిటి ప్లానర్ మురళి, డిఈఈ హనీఫ్, ఎస్ఎస్ సోమశేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్ డేవిడ్, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అర్జీలు పునరావృత్తం కాకుండా చూడాలి

## పిజిఆర్ఎస్ సమీక్షలో కమిషనర్ ఆదేశాలు



**గుంటూరు (కార్పొరేషన్) :** గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఇస్తున్న ఆర్జీల పరిష్కారనికి విభాగాధిపతులే భాధ్యత తీసుకోవాలని, అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారాన్ని అందించాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో సోమవారం పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ ప్రతి సోమవారం గత వారం అందిన ఆర్జీల పరిష్కారాలపై సమీక్ష చేస్తానన్నారు. ప్రతి అర్జీ సమగ్రంగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్జీలు పునరావృతం కాకుండా, నాణ్యమైన పరిష్కారానికి విభాగాధిపతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఆర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణ వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు జిఎంసి కార్యాలయానికి వస్తున్నారని, అవి స్థానికంగానే పరిష్కారం చేయాలన్నారు. ఫిర్యాదులకు ఇచ్చే ఎండార్స్మెంట్ ను ఆయా విభాగాధిపతులు పరిశీలించాలి అని ఆయన అన్నారు

# వినికిడి లోపం పేద పిల్లలకు కారాదు శాపం

## స్వరూప స్వచ్ఛంద సంస్థ వినికిడి పరికరాల పంపిణీ అభినందించిన డాక్టర్ కిరణ్ కుమార్



**గుంటూరు (మెడికల్) :** వినికిడి లోపం పేద పిల్లలకు శాపం కారాదని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. నగరంలోని ఎన్జీవో కళ్యాణమండపంలో సోమవారం స్వరూప చారిటబుల్ ట్రస్ట్ సంస్థ ఆధ్వర్యంలో సుమారు 150 మంది పిల్లలకు ఉచితంగా వినికిడి పరికరాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరూప చారిటబుల్ ట్రస్ట్ సుమారు 150 మంది పిల్లలకు రూ. కోటి విలువైన ఈ పరికరాలు ఇవ్వడం ఇంతవరకు ఏ సంస్థ కూడా చేయలేదన్నారు. ఒక్కొక్క పరికరం దాదాపు రూ. 60 వేల ఖరీదు ఉంటుందని, ఒక్కొక్క చిన్నారికి రెండు చెవులకు వినికిడి యంత్రాలు ఇచ్చారని చెప్పారు. వినికిడి లోపం ఉన్న చిన్నారులకు ఈ యంత్రాలు ఇవ్వటం వలన వారు ఎన్నో సమస్యల నుంచి బయటపడే అవకాశాలు ఉన్నాయన్నారు. వినికిడి లోపం ఉన్న ఎక్కువమంది విద్యార్థులకు ఈ యంత్రాలు ఎంతగానో ఉపయోగపడతాయ న్నారు. భవిష్యత్తులో కూడా అనేక పరికరాలు ఇవ్వడానికి ఈ సంస్థ ముందుకు రావడం గొప్ప విషయమని చెప్పారు. ఈ పరికరాలతో పాటు అదనంగా రెండు బ్యాటరీలు కూడా ఇచ్చారని వీటిని కూడా పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ పరికరాల సంరక్షణకు సంస్థ రెండేళ్లపాటు సర్వీస్ కూడా ఇస్తోందని నిర్వాహకులు చెప్పినట్లు ఆయన వెల్లడించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మరో 15 నుంచి 20 మిషన్లు అందుబాటులో ఉంచగలిగితే పేదవారికి అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ఈ సంస్థ చేస్తున్న కృషిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వరూప చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సురేష్ పిల్లే, ఆర్ బి ఎస్ కే నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ బాబు తదితరులు పాల్గొన్నారు

# ఈ-బైక్ డిజైన్ పోటీల్లో ఆర్.వి.ఆర్ & జె.సి ప్రతిభ



- **గుంటూరు నగర శివారు చౌడవరం ఆర్ వి ఆర అండ్ జె సి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభకు "ఓవర్ఆల్ విన్నర్" అవార్డు లభ్యం**
- **నూతన ఆవిష్కరణలో ఏ టి ఎస్, ఏ ఎఫ్ టి, విండ్ పవర్ సిస్టంల రూపకల్పన**

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** తమ కళాశాల విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రికల్ బైక్ జాతీయ స్థాయిలో అవార్డులను సాధించడం ఆనందదాయకమని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. మెకట్రోన్ మోటార్ ఆధ్వర్యంలో కోయంబత్తూర్ లోని, రామకృష్ణ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ కళాశాలలో సెప్టెంబర్ 24 -27 తేదీలలో "ఎలక్ట్రిక్ బైక్ డిజైన్ ఛాలెంజ్ (ఈ బీ డీ సీ) – సీజన్ 4.0" పేరుతో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తయారు చేసిన ఈ బైక్ ద్విచక్ర వాహనం వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో, బెస్ట్ యాసెలరేషన్ అవార్డు, బెస్ట్ హిల్ క్లింబింగ్ అవార్డు, ఆటోక్రోస్ టెస్ట్ రన్నర్ అవార్డు లతో ఓవర్ అల్ విన్నర్ అవార్డు సాధించి జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించిన విద్యార్థులను సోమవారం కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల సిబ్బంది అభినందించారు. ఈ-బైక్ డిజైన్ పోటీల్లో తమ కళాశాల విద్యార్థుల ప్రతిభ ప్రదర్శనకు జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి అవార్డులతో పాటుగా 60 వేల రూపాయల నగదు బహుమతి సాధించడం ఆనందదాయకమని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో ప్రిన్సిపాల్ డా: కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్& డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల ఈ ఈ ఈ విభాగాధిపతి డా: కె. చంద్రశేఖర్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా: డి వి వి కృష్ణ ప్రసాద్, ఐ ఓ టి విభాగాధిపతి డా: యెన్ నాగ మల్లేశ్వరరావు, పి. వెంకట మహేష్, ఆర్. మారుతీ వరప్రసాద్ తదితరులున్నారు.

## జడ్పీ చైర్మన్ దంపతులను మర్యాద పూర్వకంగా కలిసిన డిప్యూటీ సిఇవో: కృష్ణ



**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పరిషత్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సిహెచ్ కృష్ణ సోమవారం ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెని క్రిస్టినాను మర్యాద పూర్వకంగా కలిశారు. చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందించారు పాలన పరమైన అంశాలపై జడ్పీ చైర్మన్ తో డిప్యూటీ సీఈవో చర్చించారు పాలనాపరమైన విషయాలలో తన పూర్తి సహకారం అందిస్తానని తెలియజేశారు.

## ప్రజా సమస్యలు చట్ట పరిధిలో పరిష్కరించాలి: ఎస్పి



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టం) కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సోమవారం నిర్వహించారు. గుంటూరు కార్యాలయంలో వున్న కాన్ఫరెన్స్ హాలులో ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. స్వీకరింపబడిన ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించ వలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, నకిలీ పత్రాలు, ప్రేమ పేరుతో మోసం, మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ట్రాఫిక్ డిఎస్పి రమేష్ , మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి సుబ్బారావు, సిసిఎస్ డిఎస్పి శివాజీ రాజా నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించినారు. ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఫిర్యాదుదారులకు, ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేసే విధంగా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అయా పోలీసు స్టేషన్ అధికారులకు ఫోన్ చేసి సమాచారం అందించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి ఎస్ పి సీతారామయ్య, స్పెషల్ బ్రాంచ్ సి ఐ రాంబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాపాలకు ప్రాయశ్చిత్తం లేదు

**గుంటూరు మేజర్ న్యూస్:** పవిత్రమైన తిరుపతి లడ్డు తయారీలో ఉపయోగించే నెయ్యిలో జరిగిన కల్తీ వ్యవహారం ఒక ప్రాంతానికో, ఒక రాష్ట్రానికో, ఒక దేశానికో చెందినది కాదని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది శ్రీ వెంకటేశ్వరస్వామి భక్తులకు సంభందించినదని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. తిరుపతిలో ప్రసాదంలో నాటి వైసీపీ ప్రభుత్వం చేసిన అపవిత్రానికి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్తంలో భాగంగా సోమవారం శ్రీనివాసరావు తోటలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో దీపారాధన కార్యక్రమం చేపట్టారు. ఆళ్ళహరి మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిరుపతిలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని వైసీపీ నేతలు చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం లేదన్నారు. అయినా పవన్ ప్రజల కోసం, దేశం సంక్షేమం కోసం పవన్ కళ్యాణ్ మానవ ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైసీపీ నేతలకు తాము చేసామన్న విషయం తెలుసని దేవుని దృష్టి నుంచి ఎవరూ తప్పించుకోలేరన్నారు. వైసీపీ పాలనలో ప్రజలకే కాకుండా దేవాలయాలకు కూడా రక్షణ లేకుండా పోయిందన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. రామతీర్ధంలో రాముడి తల నరికినా, నరసింహస్వామి రథాన్ని తగలబెట్టినా, హనుమంతుని చేయి తీసేసినా, కనకదుర్గమ్మ గుళ్లో వెండి సింహాలు దొంగిలించటం లాంటివన్నీ వైసీపీ నేతల కనుసన్నల్లోనే జరిగాయని మండిపడ్డారు.

